# ధర్మశాస్త్రం

ధర్మశాస్త్రాన్ని హెబ్రీ భాషలో 'తోరా' అని పిలుస్తారు. దీనర్థం ఉపదేశం. సీనాయి పర్వతం మీద దేవుడు మషేకిచ్చిన ఆజ్ఞలు (నిర్గమ 20:1-సంఖ్యా 10:10) ప్రధానమైనవి గనుక వీటిని ధర్మశాస్త్రం అని పిలిచారు. ధర్మశాస్త్రం అంటే కేవలం దేవుని మెప్పు పొందడానికి పాటించవాలసిన నియమాలు మాత్రమే కాదు. ఐగుప్తు దాస్యం నుంచి విడుదల పొందిన ప్రజలు దేవుని కృపలో జీవించేలాలా వారికి సహాయం చేయడమే ధర్మశాస్త్రం ముఖ్యోద్దేశం. 119:45 వివరణ కూడ చూడండి.

వాస్తవానికి, ఆదికాండము నుంచి ద్వితీయోపదేశకాండము వరకు గల ఐదు గ్రంథాలే ధర్మశాస్త్రం అయితే. ఈ పంచకాండాలు ఆజ్ఞలు ఉపదేశాలతో బాటు ఇశ్రాయేలు పట్ల యావత్ ప్రపంచం పట్ల దేవుని కున్న ప్రేమను కూడ తెలియజేస్తున్నాయి. వాస్తవానికి, యావత్ ప్రపంచంపట్ల దేవునికున్న ప్రేమను గుర్తించక పోయినట్లయితే దేవుడు మోషే కిచ్చిన ధర్మశాస్త్రాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం అసాధ్యం.

సీనాయి పర్వతం మీద దేవుడు మోషేకిచ్చిన ఆజ్ఞలకు అదనంగా ద్వితీయోపదేశకాండము గ్రంథంలో మరికొన్ని ఆజ్ఞలు ఆదేశాలు (ద్వితీయోపదేశం)వున్నాయి. కాలక్రమంలో విభిన్న సందర్భాలు పరిస్థిలులు ధర్మశాస్త్రపరిధిని విస్తరించాయి. చెర అనంతరం యూదు శాస్త్రులు బోధకులు ధర్మశాస్త్రా పరిధిని పెంచి వివిధ పరిస్థితులకు సందర్భాలకు తగినట్లుగా ధర్మ శాస్త్రానికి అనువైనదిగా చేశాయి. యేసు కాలంలో కూడ యిది కొనసాగింది (ఉదాహరణకు, మత్తయి 5:21-39 చూడండి). ధర్మశాస్త్రముడైనను ప్రవక్తల వచనమునైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు: నెరవేర్చుటకై గాని కొట్టివేయుటకు నేను రాలేదు (మత్తయి 5:1।) అని యేసు కూడ చెప్పాడు. దేవుణ్ణి పొరుగువాణ్ణి ప్రేమించడమే ధర్మశాస్త్రం పరమార్థం అని యేసు క్లుప్తంగా చెప్పిన (మత్తయి 22:37-40) విషయాన్ని లేవీయ 19:18: ద్వితీ 6:4తో పో ల్చిచూడండి.

అపొస్తలుడైన పౌలు కూడ ధర్మశాస్త్రానికి భాష్యం చెప్పాడు. యేసు లాగానే, పౌలు కూడ ధర్మశాస్త్రసారం ప్రేమేనని సూక్ష్మీకరించాడు(రోమా 13:9). ప్రజలు ఏది తిన్నా తినకపోయినా, దేవుణ్ణి ఆరాధించడానికి ఏ రోజును ఏర్పాటు చేసుకున్నా నున్నతి ఆచరించినా నున్నతి ఆచ రించకపోయినా అందరూ దేవుని రాజ్యంలోనిక ఆహ్వానితులేనని కూడ పౌలు బోధించాడు. పౌలు భాష్యం ఆదికాండము నిర్గమకాండము లేవీయకాండము సంఖ్యాకాండము ద్వితీ యోపదేశకాండములలో గల కొన్ని నియమాలకు విరుద్ధంగా ఉన్నట్లు కన్పిస్తున్నప్పటికీ

ధర్మశాస్త్రాన్ని అనుసరించడం ద్వారా కాక, (ధర్మశాస్త్రా సంబంధమైన ఆచారవ్యవహారాలు - బలులు, సున్నతి) యేసులో వెల్లడైన దేవుని ప్రేమ ద్వారానే ప్రజలు రక్షణ పొందగలరని పౌలు భావం (రోమా 10:4: గలతీ 5:1-6). ధర్మశాస్త్రాం మనలోని పాపాన్ని ఎతిచూపిస్తూ (రోమా 3:20: గలతీ 3:19). ఏది పవిత్రమైనదో (రోమా 7:12) తెలియజేస్తుంది గనుక పౌలు దృష్టిలో యిది ప్రయోజనకరమైనదే. ధర్మశాస్త్రం ద్వారానే దేవుని కృపతో నిలబడగలరని ఆయన ఆశీర్వాదానికి పాత్రులు కాగలని కొన్ని కీర్తనలు (కీర్తన 1,19,119) తెలియజేస్తున్నాయి. మనుషులు తమను తాము సంతషపరచు కోవడంలో కాక దేవుని ధర్మశాస్త్రాన్ని విని విధేయత చూపడంలోనే ధన్యతను (ఆశీర్వాదం) వాస్తవమైన జీవాన్ని పొందగలరు (కీర్తన 1:1,2:19:7,8:119:1,92,174). .